



# మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న మన దునియా మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం... 9490056011,9603969335 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి : 3 | సంచిక : 218 | ఫిబ్రవరి 20 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# వరంగల్ జిల్లా ఆర్టీవోపై ఏసీబీ నజర్..?




## ఆర్టీవో ఆఫీసులో అక్రమాల బాగోతం

## ప్రైవేటు గుత్తేదారులతో ఇష్టారాజ్యంగా వసూళ్లు

## రిజిస్ట్రేషన్ ఒకరిపై...ఇన్సూరెన్స్ మరొకరిపై

## నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ దందా

## కలెక్టర్ చూపుతో ...దందా ఆగేనా ..?

**మన దునియా,వరంగల్ జిల్లా:ఫిబ్రవరి19**

జిల్లాలోని ఆర్టీవో కార్యాలయం అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి.వాహనాల పేరు మార్పిడి,రిజిస్ట్రేషన్,ఫైనాన్స్ క్లియరెన్స్,ఇతర జిల్లాలకు ఎన్ ఓ సి వంటి ప్రక్రియల్లో ప్రైవేటు గుత్తేదారుల చేతిలో పూర్తి వ్యవస్థ నడుస్తోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రైవేటు గుత్తేదారుల చేతిలో కార్యాలయం?ఆర్టీవో కార్యాలయంలో అధికారికంగా ఉండాల్సిన పనులుబయట ఉన్న "మధ్యవర్తులు గుత్తేదారుల" చేతిలోకి వెళ్లిపోయాయని స్థానికులు అంటున్నారు.ఒక్కో పని కోసం నిర్ణీత రుసుముకంటే రెట్టింపు-మూడు రెట్లు వసూలు చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రిజిస్ట్రేషన్ ఒకరిపైఇన్సూరెన్స్ మరొకరిపై! ఇక్కడే అసలు బాగోతం

2



## తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు – ముహూర్తం ఫిక్స్..!!




**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 19**

సీఎం రేవంత్ మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ ఏర్పాటు అయిన తరువాత వరుసగా పథకాలను అందిస్తున్నారు. ఇప్పుడు, పెండింగ్ లో ఉన్న రెండు పథకాలను అమలుకు సిద్దమవుతున్నారు.మహిళలకు రూ 2, 500, పెన్షన్లు 4 వేలకు పెంపు పైన ప్రకటనకు తుది కసరత్తు చేస్తున్నారు. ఈ మేరకు ఈ నెల 28న అసెంబ్లీలో ప్రవేశ పెట్టే బడ్జెట్ లో ప్రకటన దిశగా చర్చలు సాగుతున్నట్లు సమాచారం.తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్నాయి. 28న 2026-27 వార్షిక బడ్జెట్ ను ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టనుంది. మొదటి రోజు ఉభయ సభలను

(మిగతా 2వ పేజీలో..)

## అలర్ట్..తెలంగాణలో స్కూల్స్ సమయం మార్పు, సమ్మర్ హాలీడేస్ ప్రకటన..

**మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 19**

తెలంగాణలో ఎండలు పెరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం



2

## రైతు భరోసా కు వేళా యె...

3

# గులాబీ కోటలో గుప్పుమన్న గ్రూపు రాజకీయాలు

"షాద్ నగర్ మున్సిపల్" "బిఆర్ఎస్" కు జస్ట్ మిస్సా..!?

"బిఆర్ఎస్" లో టార్గెట్ కానున్న నేత ఎవరు..?

ఇంటి దొంగల భరతం పడతామంటున్న క్యాడర్

షాద్ నగర్ "బిఆర్ఎస్" లో మున్సిపల్ రచ్చ

దొంగ చాటు రాజకీయాలు ఎవరివి..? దొర రాజకీయాలు ఎవరివి..?

బిఆర్ఎస్ ఓటమి ఎవరి ఖాతాలోకి.. ?

ఎలక్షన్ టార్గెట్ నవీన్ రెడ్డా? లేదా అంజయ్యా..?

11 మందిని కౌన్సిలర్లుగా గెలిపించిన అంజయ్య యాదవ్ సత్తాపై ఎవరేం అంటున్నారు..

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 19**

షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీలో మున్సిపల్




2

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం – మన ప్రపంచం

## తెలంగాణలో మహిళలకు రూ.2,500, పింఛన్ల పెంపు – ముహూర్తం ఫిక్స్..!!




**(మొదటి పేజీ తరువాయి)**

ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఈసారి సభను 10 నుంచి 15 రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది.ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖలవారీగా ప్రీ బడ్జెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది.

పెండింగ్ హామీల అమలుకు నిధుల కేటాయింపుఅధికారంలోకి వచ్చి రెండున్నారేళ్లు పూర్తి కానుండటంతో… ప్రభుత్వం పెండింగ్ హామీల అమలు దిశగా కసరత్తు చేస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ 2, 500 .. అదే విధంగా పెన్షన్ రూ 4,000 కు పెంపు పైన ప్రకటన ఉండే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా.. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇక, ఈనెల 23న సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరుగనుంది.ఈ కేబినెట్‌లో బడ్జెట్ సమావేశాలపై అధికారిక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సంక్రాంతి సమయంలోనే ఈ రెండు పథకాల అమలు పైన ప్రకటన ఉంటుందని భావించారు. అయితే, ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆలస్యం అయింది. త్వరలో జెడ్పీ ఎన్నికలతో పాటుగా మూడు కార్పోరేషన్లుగా విభజించిన గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో… సంక్షేమంతో పాటుగా పెండింగ్ హామీల అమలు పైన బడ్జెట్ లో ప్రకటన చేసేందుకు కసరత్తు జరుగుతోంది. ఈ నేపథ్యం లో బడ్జెట్ పైన రాజకీయంగానూ ఆసక్తి నెలకొంది.

## అలర్ట్..తెలంగాణలో స్కూల్స్ సమయం మార్పు, సమ్మర్ హాలీడేస్ ప్రకటన..

కీలక నిర్ణయం తీసుకుంది. మార్చి 16 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులను ప్రారంభిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే వేసవి సెలవుల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. మార్చి 16 నుంచి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మాత్రమే పనిచేస్తాయి. 10వ తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం 1:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జరుగుతాయి. ఏప్రిల్ 24 నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభమవుతాయి. జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయి.

ఉర్దూ మీడియం పాఠశాలలకు ప్రత్యేక రాయితీ:

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని, ఉర్దూ మీడియం స్కూల్స్ సమయాల్లో మార్పులు చేశారు. ఈ పాఠశాలలు ఉదయం 8:00 నుండి మధ్యాహ్నం 1:30 వరకు పనిచేస్తాయి. సిలబస్ పూర్తి చేసేందుకు అవసరమైతే వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఎండ తీవ్రత వల్ల విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. తల్లిదండ్రులు తమ ప్రయాణ ప్రణాళికలను ఈ షెడ్యూల్ ప్రకారం ప్లాన్ చేసుకోవచ్చని సూచించింది.




# గులాబీ కోటలో గుప్పుమన్న గ్రూపు రాజకీయాలు

ఎన్నికల లొల్లి మొదలైంది.. అధికార పార్టీకి కూడా అంతుచిక్కని వ్యూహంతో గట్టి పోటీ ఇచ్చి 11 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలను నిలబెట్టుకున్న తీరుపై పార్టీలో క్యాడర్ మధ్య అంతర్మదనం జరుగుతుంది. షాద్ నగర్ మున్సిపల్ పీఠం తృటిలో బీఆర్ఎస్ ఖాతా నుండి తప్పింది అన్న ధోరణి ఇప్పుడు ఆ పార్టీని ఆవేదనకు ఆందోళనకు గురిచేస్తుంది. కలిసికట్టుగా రాజకీయ శత్రువులు ఎదుర్కుంటే కాంగ్రెస్ ఖతం అయ్యేది అని ఇప్పుడు ఆలోచనలో పడ్డారు గులాబీ తమ్ముళ్లు. ఇంతవరకు బాగానే ఉంది కానీ ఇప్పుడే సోషల్ మీడియాలో వార్ మొదలైంది. ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అంతర్గతంగా బిఆర్ఎస్ ఓటమికి కారకుడు అయ్యాడని ఓవర్గం ఆరోపిస్తుండగా, ఒకవేళ నవీన్ రెడ్డి చేతిలో ఎన్నికలు పెట్టి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఖతం అయ్యేదని మరో వర్గం ఆరోపిస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎవరికి క్రెడిట్ దక్కింది ఎవరికి క్రెడిట్ పోయింది.. పక్కన పెడితే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ల మధ్య సఖ్యత లేని కారణంగా ఈ పీఠం కదిలిపోయిందని పార్టీలోని తటస్తులు అంటున్నారు. ఎన్నికల్లో 11మంది కౌన్సిలర్లను గెలిపించుకొని సత్తా చాటిన

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ ఎన్నికల్లో అడ్డు తగిలారా? అన్న ప్రశ్న కూడా ఇప్పుడు ఉత్పన్నమవుతుంది.

మరోవైపు ఎమ్మెల్సీ తెరవెనుక తన అంచులను గెలిపించుకున్నారన్న సంతోషం ఎమ్మెల్సీ వర్గంలో వ్యక్తం అవుతుంది. ఎవరికి వారే ఎన్నికలపై పోస్టుమార్టాలు చేసుకుంటున్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల పరిస్థితిని పరిశీలిస్తే.. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల మధ్య మొత్తం పోలైన ఓట్ల తేడా 825 ఓట్లు మాత్రమే. ఈ రేంజ్ లో ఓట్లు ప్రతిపక్షం సంపాదిస్తుందని కూడా ఎవరు అంచనా వేయలేదు. ఒక్క హాలో షాద్ నగర్ మాత్రమే తన సర్వేలో కాంగ్రెస్ 18 సీట్లకు బలంగా ఉంటుంది ఏమైనా పొరపాట్లు చేసుకుంటే మూడు సీట్లు తగ్గే అవకాశం ఉంటుందని సరిగ్గా అంచనా వేసింది. అలాగే జరిగింది కూడా. ఇకపోతే మొత్తం వార్డులు 28 కాగా మొత్తం ఓటర్లు 53,407. మొత్తం పోలైన ఓట్లు 40, 713 (మహిళలు 20,473 పురుషులు 20,240) పోలింగ్ శాతం: 76. 26 నమోదయింది, ఇకపోతే 16, 586 ఓట్లు బిఆర్ఎస్ కు రాగా కాంగ్రెస్ పార్టీకి 17,411 ఓట్లు వచ్చాయి. ఇంత పకడ్బందీగా జరిగిన టిఆర్ఎస్ వ్యూహం మరికొన్ని సీట్లు సాధించి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది అన్న అనుమానాలు పార్టీ వ్యక్తం చేస్తుంది. గులాబీ పార్టీకి సీట్లు చేజారిన అంశంలో తప్పు ఎవరిది? తెర వెనుక రాజకీయం ఎవరిది తెరపై రాజకీయం ఎవరిది? అన్న పోస్టుమార్టం క్యాడర్ మధ్య చర్చ జరుగుతుంది.

విషయం ఏమిటంటే..?

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పార్టీ ఇన్చార్జిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు. ఆయన వ్యూహాత్మకమైన ధోరణి అవలంబించి 11 స్థానాలను సాధించుకోగలిగారని కార్యకర్తలు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెరవెనుక నాటకాలు ఆడకపోతే మరిన్ని సీట్లు సాధించి కాంగ్రెస్ పార్టీని డైలామాలో పడేసేవారమని కొందరు అంటున్నారు. ఎనిమిదో వార్డు పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎం.బిక్షపతి ఇటీవల మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి బిఎస్ సుధీర్ కు కొమ్ముకాశారని పార్టీ ఫండ్ పంపించారని మీడియాకు చెప్పడంతో మరోసారి గులాబీ కోటలో గ్రూపు విభేదాలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత తొమ్మిదవ వార్డులో కూడా పార్టీ అభ్యర్థిని అక్కడ కాదని విపక్ష అభ్యర్థికి కూడా ఆర్థిక సహకారం అందించారని అక్కడ కూడా బిఆర్ఎస్ సిట్టింగ్ కౌన్సిలర్ స్థానాన్ని నిలబెట్ట లేకపోయిందని అంటున్నారు. 24వ వార్డులో కూడా అధికార పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థినీ కాదని బిజెపి అభ్యర్థికి అంతర్గత పొత్తు పెట్టుకున్నారన్న మరో వాదన కూడా పార్టీ వర్గాలు తెరపైకి తెస్తున్నాయి. నవీన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో వేలు పెట్టకపోతే మరిన్ని ముఖ్యమైన సీట్లు వచ్చేవని ఒకవేళ ఇంకో మూడో నాలుగు సీట్లు వచ్చి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదని 100% సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేదని ఇప్పుడు అంతర్మదనం చెందుతున్నారు.

నవీన్ రెడ్డి ఉంటే.. గులాబీ జెండా ఎగిజరేది..!

ఆయన ఉంటే మున్సిపల్ లో గులాబీ జెండా ఎగిరేది అంటూ పార్టీలో అంతర్మదనం ప్రారంభమైందని ఓ వార్త సోషల్ మీడియాలో నవీన్ రెడ్డి అభిమానులు హల్చల్ చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నవీన్ రెడ్డి కీలకపాత్ర పోషించి ఉంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చుక్కెదురయ్యేదని మరో వర్గం అంటున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగ్రామం వీర్లపల్లిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యూహాత్మక ధోరణితో వ్యవహరించి అక్కడ తన అనుచరుని గెలిపించుకున్నాడని, తాను అనుకున్న వారిని మునిసిపాలిటీలో కూడా గెలిపించుకోగలిగాడని, ఎమ్మెల్సీ తలుచుకుంటే ఇంకా మరిన్ని స్థానాలు వచ్చేవని జస్ట్ మిస్ మున్సిపల్ పీఠం అంటూ ఇప్పుడు నవీన్ రెడ్డి అభిమానులు కూడా హల్చల్ సృష్టిస్తున్నారు. సొంత గ్రామంలోని ఎమ్మెల్యే సర్పంచ్ సీటును గెలిపించుకోలేని అంశాన్ని తెరపైకి తెస్తూ పట్టణంలో పూర్తిస్థాయిలో గెలుపొందాలంటే భవిష్యత్తులో నవీన్ రెడ్డి తెరపై పనిచేయాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు. నవీన్ రెడ్డిని మున్సిపాలిటీలో ప్రచారానికి రాకుండా అడ్డుకున్నది ఎవరు? అంజయ్యను నవీన్ రెడ్డిని సమన్వయం చేయలేక తప్పు చేసిన పాపం అగ్రనాయకులధేనా అని తటస్తులు అంటున్నారు. మున్సిపల్ ఫలితాలలో అంతర్గతంగా నవీన్ రెడ్డి మద్దతు చూసుకొని చాలామంది గెలిచారని, ఆయన ఆర్థిక సహకారం కూడా పరిపుష్టిగా అందడంతో ఎన్నికలు అయ్యాక అతన్ని ఒక్కొక్కరు వరుస పెట్టి కలుస్తున్నారని మరికొందరు ఉప్పందిస్తున్నారు. అంతర్గత విభేదాల నేపథ్యంలో కొందరు తమకు అనుకూలంగా పరిస్థితులు మార్చుకునేందుకు అంజయ్య, నవీన్ రెడ్డిల మధ్య మరింత పచ్చగడ్డి వేస్తున్నట్లు సమాచారం. ఇద్దరు కలిస్తే చిత్తడి చిత్తడే.. అని మరికొందరు అంటున్నారు. విభేదాలు పక్కన పెట్టి శత్రువును ఎదిరిస్తే బిఆర్ఎస్ గులాబీ కోట ముందు గడ్డి పీకే మొనగాళ్లు కూడా కనిపించే వారు కారని అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలో బతికించేది పూర్వ వైభవం తెచ్చేది ఎలా అనే దానిపై తటస్తులు కూడా అంతర్మదనం చెందుతున్నారు. అంజయ్య, నవీన్ రెడ్డి గ్రూపు రాజకీయాల మధ్య సామాన్య కార్యకర్తలు, నాయకులు నలిగిపోతున్నారని వీళ్ళ పంచాయతీ మా చావుకు వచ్చిందని మరికొందరు అంటున్నారు. కలిసి శత్రువుని కొడితే మేంబాగుపడే వారం కదా ? అని మరి కొందరు అంటున్నారు. తెరపైకి వచ్చిన బిఆర్ఎస్ మున్సిపల్ పంచాయతీ రచ్చ ఎందాక వెళ్తుందో చూడాలి.. ? అయితే ఒకటి మాత్రం కార్యకర్తలు బేరీజు వేసుకుంటున్నారు. ప్రజల అభిమానంతో బిఆర్ఎస్ పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ దానిని అంతర్గత విభేదాల వల్ల వైభవాన్ని కోల్పోయారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తప్ప ఎవరిది? ఒప్పు ఎవరిది? దొరలా పోరాడింది ఎవరు? దొంగలా తెరవెనుక రాజకీయం చేసింది ఎవరు? సాక్షదారాలలతో సహా

అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకునేందుకు రెండు వర్గాలు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం..

# వరంగల్ జిల్లా ఆర్టీవోపై ఏసీబీ నజర్..?

**(మొదటి పేజీ తరువాయి)**

బయటపడుతోందని సమాచారం.కొన్ని వాహనాల్లో రిజిస్ట్రేషన్ వివరాలు ఒకరి పేరుపై,ఇన్సూరెన్స్ మరో వ్యక్తి పేరుపై నమోదు అవుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.ఇలాంటి తప్పిదాలు అనుకోకుండా జరగవనిఽఇది వ్యవస్థాత్మకంగా జరుగుతున్న దందానే అని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.నకిలీ పత్రాలతో రిజిస్ట్రేషన్ దందా ఇక మరింత సంచలనంగా నకిలీ ఆధార్,నకిలీ అడ్రస్ ప్రూఫ్, నకిలీ సంతకాలతో వాహనాల రిజిస్ట్రేషన్,పేరు మార్పిడి జరుగుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి.ఇలా జరిగితేఽవాహనం ఎవరిది? బాధ్యత ఎవరిది? ప్రమాదం జరిగితే నష్టపరిహారం ఎవరు భరిస్తారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి."అధికారులకూ తెలుసు" అనే ఆరోపణలు

ఈ వ్యవహారంలో కేవలం మధ్యవర్తులే కాదు

క్లర్క్ స్థాయి నుంచి పై స్థాయి వరకు కొందరు కీలక వ్యక్తుల పాత్ర ఉందని ప్రచారం జోరుగా సాగుతోంది."ఎవరి జేబు నింపితే పనిఽ లేకపోతే వారం రోజులు తిరగాల్సిందే" అనే మాటలు ఇప్పుడు ప్రజల్లో వినిపిస్తున్నాయి.

కలెక్టర్ చూపుతోఽ దందా ఆగేనా?

ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ అంశం వెళ్లిందన్న సమాచారం.అయితేఽఒక్కసారి తనిఖీ చేస్తే సరిపోతుందా?లేదా మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేసే చర్యలు తీసుకుంటారా?అన్నది ఇప్పుడు జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది.ప్రజలు మాత్రం స్పష్టంగా కోరుతున్నది ఒక్కటేఽసంపూర్ణ విచారణ అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై చర్యలు మధ్యవర్తుల వ్యవస్థను పూర్తిగా తొలగింపు అవుతుందా అని వాహనదారులు గుసగుసలాడుతున్నారు.

మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఫిబ్రవరి । శుక్రవారం । 20 । 2026


# రైతు భరోసా కు వేళా యె...



మన దునియా,హైదరాబాద్: ఫిబ్రవరి 19

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా డబ్బులు ఎప్పుడెప్పుడు జమ అవుతాయా అని ఎదురుచూస్తున్న రైతుల ఖాతాల్లో రెండు, మూడు రోజుల్లో డబ్బులు జమ చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నది.మున్సిపల్ ఎన్నికలు అయిన వెంటనే డబ్బులు జమ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే. మున్సిపల్ ఎన్నికలు ఈ నెల 11వ తేదీన జరగగా, 13వ తేదీన కౌంటింగ్ జరిగింది. 16,17తేదీల్లో గెలిచిన అభ్యర్థుల ప్రమాణ స్వీకారంతో పాటు చైర్మన్, వైస్‌చైర్మన్ల ఎన్నిక పూర్తయ్యింది. దీంతో మంగళవారం నాటికి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది. దీంతో రెండు, మూడు రోజుల్లో ఒకేసారి రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయం జమ చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు అధికారవర్గాల సమాచారం. గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో ఆశించిన దానికంటే ఎక్కువ ఫలితాలను అధికార పార్టీ సాధించ డంతో ఈ యాసంగి సీజన్‌కు గాను రైతుల ఖాతాల్లో పూర్తి స్థాయిలో డబ్బులు జమ చేసి మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఆ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాలకు చెందినవి కావడంతో ప్రభుత్వం ఈ ఎన్నికల్లోనూ మెజారిటీ మండల, జిల్లా పరిషత్‌లను కైవసం చేసుకునేందుకు గాను సత్వరమే రైతుభరోసా సాయాన్ని రైతులఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. మున్సిపల్ ఎన్నికల సమదర్భంగా ఆయాజిల్లాల్లో నిర్వహించిన బహిరంగసభల ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా సాయాన్ని జమ చేస్తామని ప్రకటించారు. ఆ మేరకు రాష్ట్రవ్యాప్తంగా కావాల్సిన సుమారు 9 వేలకోట్ల రూపాయలను ఆర్థికశాఖ సమీకరిస్తున్నది. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుంచి సాగు భూములకే రైతు భరోసా సాయాన్ని అందిస్తామని చెబుతున్నది. వానాకాలం సీజన్‌లో సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటుంది. యాసంగి సీజన్‌లో సాగునీటిని బట్టి కొంత విస్తీర్ణం తగ్గుతుంది. కానీ ప్రభుత్వం ఆ లెక్కల జోలికి పోకుండా వానాకాలం సీజన్‌లో పట్టా భూములు కలిగిన ఎంతమంది రైతులకు రైతు భరోసా కింద సాయాన్ని అందించామో వారందరికీ, ఇంకా మిగిలిపోయిన వారందరికీ డబ్బులు జమ చేయాలనే ఆలోచన చేసినట్లు సమాచారం. పంటలు సాగు చేసిన భూములకే రైతు భరోసా ఇవ్వాలని ఈ యాసింగి సీజన్‌కు ముందు నిర్ణయించి సింథటిక్ ఎపర్చర్ రాడార్(సర్) టెక్నాలజీతో శాటిలైట్ మ్యాపింగ్ సర్వే ఆధారంగా డబ్బులు జమ చేయాలని భావించారు. ఈ సర్వే వల్ల సాంకేతిక సమస్యలు తలెత్తడంతోపాటు పంటులు సాగుచేసిన రైతులకు పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం అందకుండా పోయే ప్రమాదం ఉందని గమనించిన ప్రభుత్వం వానాకాలం సీజన్‌లో పంటలు సాగుచేసిన రైతులందరికీ డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం అధికార వర్గాలకు సమాచారం ఇచ్చిందని తెలిసింది.

ఫ వానాకాలం సీజన్‌లో రైతుల ఖాతాల్లో రూ.42కోట్లు జమ..

గడిచిన వానాకాలం సీజన్‌లో పూర్తిస్థాయిలో ఎకరానికి 6వేల రూపాయల చొప్పున 1,21,698 మంది రైతులఖాతాల్లో 88కోట్ల 86లక్షల రూపాయలను తొమ్మిది రోజుల్లో ప్రభుత్వం జమ చేసింది. అంతకుముందు యాసంగి సీజన్‌లో 3ఎకరాల వరకు భూములు కలిగిన 1,14,313రైతులకు 42కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. 3ఎకరాలకు పైగా భూములు ఉన్న వారికి పెట్టుబడి సాయాన్ని ఇవ్వలేదు. అయితే ఈ సీజన్‌లో పంటలు సాగుచేసిన భూములను గుర్తించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయాలని మొదట ప్రభుత్వం శాటిలైట్ మ్యాపింగ్‌తో పాటు వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో చేపట్టే క్రాప్‌బుకింగ్ సర్వేను కూడా పరిగణనలోకి తీసుకుని ఈ పథకాన్ని వర్తింపజేయాలని నిర్ణయించారు. గతంలో పట్టా భూములు కలిగిన వారందరికీ రైతు బంధు పథకాన్ని వర్తింపజేసి ధరణి పోర్టల్‌ను అనుసంధానం చేసుకుని డబ్బులు జమ చేశారు. దీంతో రియల్ ఎస్టేట్ వెంచర్లు, ప్రభుత్వ అవసరాల కోసం భూములు ఇచ్చిన వారికి, పంటలు సాగు కానీ బీడు భూములు, రాళ్లు, రప్పలు, బంచరాయి తదితర భూములు గల వారికి రైతు బంధు డబ్బులను జమ చేశారు. తాము అధికారంలోకి వస్తే అలాంటి పరిస్థితి రానివ్వమని, పంటలు సాగు చేసే వారికే రైతు భరోసా పథకాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఎకరానికి రెండు పంటలకు కలిపి 15 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయాన్ని అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. ఆ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా నిలిచి పోయిన రైతుబంధు పథకం డబ్బులను 2024జనవరిలో రైతుల ఖాతాల్లో జమచేసింది. అదే ఏడాది వానాకాలం సీజన్‌లో ప్రభుత్వం రైతుభరోసా కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని అందించలేదు. కానీ 2లక్షల రూపాయల వరకు పంట రుణాలను మాఫీ చేశారు. ఆ తర్వాత రాష్ట్రంలో సాగులో ఉన్న భూముల గురించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖాధికారులు సర్వేచేసి లెక్కలు తీశారు. అయితే ఈసర్వే పకడ్బందీగా జరగలేదని, తూతూ మంత్రంగా జరిగిందని భావించిన ప్రభుత్వం గత ఏడాది యాసంగిసీజన్ జనవరిలో రైతు భరోసా పథకాన్ని ఆరంభించినప్పటికీ, 3 ఎకరాల భూములు కలిగిన వారికి మాత్రమే డబ్బులను రైతుల ఖాతాల్లో వేశారు. వానాకాలం సీజన్‌లో పూర్తిస్థాయిలో రైతుభరోసా కింద డబ్బులు ఇవ్వగా, ఈ సీజన్‌లో శాటిలైట్ మ్యాపింగ్ సర్వే ద్వారా పంటలు సాగుచేసిన రైతులకు డబ్బులు జమ చేయాలని భావించిన ప్రభుత్వం, సాంకేతిక కారణాల వల్ల సర్వేలో జాప్యం జరుగుతుండడంతో వానాకాలం సీజన్‌లో డబ్బులు జమ చేసిన రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని నిర్ణయించింది. దీంతో రెండు, మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసి మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

# ఇన్ స్టాలో పరిచయమైన ధనవంతుడి కోసం ఏపీకి వచ్చిన జార్ఖండ్ వివాహిత.. ఆ తర్వాత అసలు ట్విస్ట్..

మన దునియా,మచిలీపట్నం: ఫిబ్రవరి 19




సోషల్ మీడియా పరిచయాలు ఎలాంటి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయో మనం రోజూ చూస్తూనే ఉన్నాం. అనైతిక సంబంధాలు, అసాంఘిక పనులకు సోషల్ మీడియాను మాధ్యమంగా వాడుకుంటున్నారు కొందరు. తాజాగా సోషల్ మీడియా పరిచయం ఓ వివాహితను దారి తప్పేలా చేసింది. పెళ్లై, పిల్లలున్న వివాహిత సోషల్ మీడియా మాయలో పడింది. ఏపీలో పరిచయం అయిన వ్యక్తిని నమ్మి.. అతని ప్రేమలో మునిగిపోయింది. కానీ ఆ నమ్మకంలో చేసిన తప్పు.. చివరకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళ్తే.. జార్ఖండ్‌కు చెందిన 30 ఏళ్ల వివాహితకు ఇన్ స్టాగ్రామ్‌లో ఓ వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇద్దరు గంటల కొద్దీ చాటింగ్‌లో మునిగితేలారు. ఆపై ఆడియో, వీడియో కాల్స్ కూడా నడిచాయి. వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. తనను ధనవంతుడిగా, అనుభవం ఉన్న వ్యాపారవేత్తగా పరిచయం చేసుకున్న ఆ వ్యక్తి మాటలను ఆమె పూర్తిగా నమ్మేసింది. భర్త, ముగ్గురు చిన్నారులను వదిలి.. ఇన్‌స్టాగ్రామ్ ప్రియుడితో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆ మహిళ ఇంటి నుంచి పారిపోయి ఏపీ చేరుకుంది. కృష్ణాజిల్లా మచిలీపట్నంలో తన ఆన్ లైన్ ప్రియుడ్ని కలుసుకుంది. అయితే అక్కడే అసలు నిజం బయటపడింది. తనను ధనవంతుడు అని చెప్పుకున్న వ్యక్తి వాస్తవానికి దినసరి కూలీగా పనిచేస్తున్నాడని తెలిసి ఆమె షాక్ గురైంది. తాను మోసపోయానని గ్రహించి తీవ్ర నిరాశకు లోనైంది.. ఇంతలో ఆమె కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఫోన్ సిగ్నల్, సోషల్ మీడియా వివరాల ఆధారంగా ఆమె ఉన్న ప్రదేశాన్ని గుర్తించారు. పోలీసుల జోక్యంతో మహిళను సురక్షితంగా తీసుకువచ్చారు. తల్లిదండ్రులు, బంధువులు కలిసి ఆమెకు నచ్చజెప్పడంతో చివరకు తిరిగి తన కుటుంబం వద్దకు చేరింది. ఈ ఘటనలో విశేషం ఏమిటంటే భార్య దారి తప్పినా.. భర్త మంచి మనసుతో తిరిగి ఆమెను ఏలుకునేందుకు అంగీకరించాడు. కుటుంబం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం మరో అవకాశాన్ని ఇవ్వాలని నిర్ణయించుకున్నాడు. టెక్నాలజీ దూరాలను దగ్గర చేస్తుంది. కానీ మరోవైపు చెడు సావాసాలను కూడా పరిచయం చేస్తుంది. అందుకే అప్రమత్తత అవసరం అని సైబర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# రైస్ మిల్లుకు వెళ్తున్న రేషన్ బియ్యం లారీ పట్టివేత

**రూ.10.8 లక్షల విలువైన 30 టన్నుల బియ్యం**

**రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న సమాచారం రావడంతో....**





మన దునియా,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా: ఫిబ్రవరి 19

ఆలమూరు మండలం జొన్నాడ వద్ద ఎస్సై జి నరేష్ పట్టుకున్నారు. 30 టన్నుల బియ్యాన్ని లారీలో తరలిస్తున్నారు. వాటిని పట్టుకుని ఆరా తీయగా రేషన్ బియ్యంగా వెల్లడయింది.విజయవాడ సమీపం నుంచి ఈ బియ్యాన్ని తీసుకొస్తున్నారు.ఈ బియ్యం విలువ సుమారు రూ. 10.8 లక్షలు ఉంటుంది. దీనిపై ఎస్ఐ నరేష్ బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ డ్రైవర్ ఆకుల శివకృష్ణ మణికంఠ ను అరెస్టు చేశారు.కాకినాడకు చెందిన కె.చంద్రశేఖర్‌కు చెందిన లారీ గా గుర్తించారు. అయితే ఈ బియ్యం కాకినాడ వెళుతున్నట్లు వారు చెబుతున్నారు. కాని కోస్తా జిల్లాలోనే రేషన్ బియ్యం కొనుగోలు కేంద్రంగా ఉన్న ఆలమూరు మండలం మోదుకూరు రైస్ మిల్లులకు ఈ బియ్యం వస్తున్నట్లు సమాచారం.ఈ బియ్యాన్ని మండపేట మండలం వేములపల్లి గౌడాన్ లో దిగుమతి చేసి లారీని ఆలమూరు పోలీసు స్టేషన్ కు తరలిస్తామబి మండల సివిల్ సప్లై అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు.

# ఎరువుల బుకింగ్ మొబైల్ యాప్‌లోనే

**వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల**

మన దునియా,హైదరాబాద్,ఫిబ్రవరి 18




రైతుల అవసరాలకు అనుగుణంగా నిర్ణీత సమయానికి ఎరువులు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన 'ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్' ఇకపై రాష్ట్రమంతటా అమలు కానుంది.గత ఖరీఫ్ సీజన్‌లో ఐదు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేసిన ఈ మొబైల్ యాప్‌ను యాసంగి సీజన్‌లో రాష్ట్రమంతటా అమలు చేస్తున్నామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ప్రకటించారు. గతంలో డీలర్ కేంద్రాల్లో ఆధార్ ధృవీకరణ ఆధారంగా ఎరువుల పంపిణీ జరిగేది. దుకాణాల వద్ద భారీ క్యూ లైన్లు, బ్లాక్ మార్కెట్, అధిక ధరలతో రైతులు ఇబ్బంది పడేవారు. ఈ సమస్యలకు పరిష్కారంగానే ప్రభుత్వం మొబైల్ యాప్‌ను తీసుకొచ్చిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.మొబైల్ యాప్‌లో సమీపంలోని డీలర్ల వద్ద ఉన్న ఎరువుల నిల్వలు కనిపిస్తాయి. వాటి ఆధారంగా రైతులు ఎరువులు బుక్ చేసుకోవచ్చు. బుకింగ్ నిర్ధారణ అయిన తర్వాత డీలర్ వద్దకు వెళ్లి యూరియాను తెచ్చుకోవచ్చు. ఈ విధానం వల్ల ఎరువుల దుకాణాల వద్ద పడిగాపులు పడే సమస్య తప్పడంతో ఈ విధానంపై రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తుమ్మల తెలిపారు. బుధవారం(ఫిబ్రవరి 18) నాటికి 14.29 లక్షల మంది రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా 56.86 లక్షల బస్తాల యూరియా బుక్ చేసుకోగా 51.47 లక్షల బస్తాల పంపిణీ పూర్తయినట్లు తెలిపారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ

**హాజరైన మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

మన దునియా,పాపిరెడ్డిగూడ: ఫిబ్రవరి 19



ధైర్యం, న్యాయం మరియు ఆత్మగౌరవానికి నిలువుటద్దం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని కేశంపేట్ మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కొనియాడారు. పాపిరెడ్డిగూడ గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన భూమి పూజ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శివాజీ జయంతిని పురస్కరించుకుని ఆమె మాట్లాడుతూ.. శివాజీ మహారాజ్ ఒక దార్శనిక నాయకుడని, ఆయన అసాధారణ వ్యూహాలు, స్వరాజ్య స్థాపన నేటికీ మనందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య, ఉపసర్పంచ్ తాండ్ర జ్యోతి నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, లక్ష్మీనారాయణ, తాండ్ర రమేష్ రెడ్డి, పర్వతాలు, నర్సింలు, యాదయ్య, వార్డ్ మెంబర్లు, సురేష్, నందు, రవి, శ్రీను, నరేందర్, ప్రవీణ్, చిన్న, ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI Number
TELTEL/2023/85680

మన దునియా

Our News Our World

మన అక్షరం - మన ప్రపంచం

# కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతాం**

**కాంగ్రెస్ పార్టీలో గోపులాపూర్ గ్రామస్థుల చేరిక**

**డీసీసీ ప్రదన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,**

**చింతల రాజ్ వీర్,బర్మ రాంచెంద్రమ్**



**మన దునియా,నారాయణరావుపేట్: ఫిబ్రవరి 19**

కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ అన్నారు.ఈ సందర్భంగా నారాయణరావు పేట మండల పరిధిలోని గోపులాపూర్ లో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురటి రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామానికి చెందిన వర్డ్ మెంబెర్ కురటి రేణుక ,తో పాటు పలువురు గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీలో చేరారు .వీరికి డీసీసీ ప్రధాన కార్యదర్శిలు మీసం నాగరాజ్ యాదవ్ ,చింతల రాజ్ వీర్ ముదిరాజ్ ,మండల అధ్యక్షులు బర్మ రామచెంద్రం పార్టీ కండువా వేసి పార్టీలోకి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు కలిసి మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్త చాటుతామని ధీమావ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ,రేషన్ కార్డ్స్ ,ఉచిత కరెంట్ 200యూనిట్లు ,మహిళలకు ఉచిత బస్సు లాంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని, అందుకు నిదర్శనం మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల మెమోరాండం అన్నారు.అభివృద్ధి ,సంక్షేమం రెండు కన్నుల సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులూ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ మాజీ కార్యదర్శి కల్లూరి నర్సింలు ,కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి రెడ్డి మహేందర్ రెడ్డి ,నాయకులూ ఉడుత ప్రశాంత్ ,కుమార్, ఇబ్రహీంలు పాల్గొన్నారు.పార్టీలో చేరిన వారు పర్స నర్సయ్య ,బత్తుల ఆంజనేయులు ,కొమురయ్య , వెంకట్ ,రాకెష్ ,యాదయ్య,కనకయ్య ,బక్కయ్య కొమురయ్య ,యాదయ్య ,మల్లయ్య ,చెంద్రమ్ ,దేవరాజ్ ,కనకరాజు ,కనకాచారి ,తిరుపతి ,నరేష్ ,ప్రవీణ్ ,రెనవ్వా ,మమత ,భాగ్యమ్మ ,ప్రమీల ,సునీత ,మాదవి తదితరులు పాలుగోన్నారు

# కామన్ పల్లిలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు!!



**జన్నారం,ఫిబ్రవరి 19,(మన దునియా ప్రతినిధి శరత్)**

హిందూ స్వరాజ్య స్థాపకుడు,సాహసానికి మారుపేరు అయిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు కామన్ పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఘనంగా నివాళులర్పించిన శివాజీ సేన కమిటీ సభ్యులు గ్రామంలోని శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు."జై భవానీ.. జై శివాజీ" అనే నినాదాలతో గ్రామ వీధులు మారుమోగాయి.శివాజీ మహారాజ్ చూపిన ధైర్యసాహసాలు,ఆయన పరిపాలనా దక్షత నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.శివాజీ ఆశయాలను స్మరిస్తూ,దేశ భక్తిని చాటాలని సభ్యులు పిలుపునిచ్చారు.గ్రామస్తులందరూ ఐక్యమత్యంతో ఈ వేడుకలను నిర్వహించడం విశేషం.శివాజీ మహారాజ్ చూపిన ధర్మ మార్గంలో నడవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,గ్రామ పెద్దలు రాజేశ్వర్ రావు,అంజన్న,మల్లయ్య,వెంకటి,రాయమల్లు,బుచ్చన్న,కమిటీ సభ్యులు రాగంశెట్టి ప్రవీణ్,కొత్తపెల్లి నరేష్,సురేష్,నరేష్,అచ్చె సాయి,సంగ వరంజయ్,పంచేర్పుల పోషన్న,బైకం లక్ష్మణ్ మరియు గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలి





**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**

**అరె కటిక సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు**

**పట్టణ ముఖ్య కూడలిల్లో భారీ బైక్ ర్యాలీ**

**హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు...**

**మన దునియా,షాద నగర్: ఫిబ్రవరి 19**

ఛత్రపతి శివాజి దీరత్వం, రాజ్యానీతి అమోగం అని, ఆయన అందించిన సేవలు నేటికీ చరిత్రలో నిలిచిపోయాయని, ఆయన చూపిన మార్గంలో నేటి యువత ప్రయాణించాలని, ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద నగర్ పట్టణంలో అరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి మహారాజ్ 396వ జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, బీజేపీ నేతలు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, నూతన కౌన్సిలర్లు దిలీప్, చందులాల్ సంతోషి బాయ్, మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రిస్, పట్టణ పురాప్రముఖులు భారీగా హాజరయ్యారు. అరె కటిక యూత్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్యకూడాలిల్లో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ వద్ద ఉన్న ఛత్రపతి శివాజి విగ్రహానికి ఎమ్మెల్యే, తదితర నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులను, నాయకులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

శివాజీ ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... భారతీయ సాహసానికి, పౌరుషానికి నిలువుటద్దం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. అతి తక్కువ వయసులోనే మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, సామాన్య ప్రజల కోసం 'స్వరాజ్యం' స్థాపించిన ఘనత శివాజీదని ఆయన అన్నారు. పరాయి స్త్రీలను తల్లులుగా గౌరవించిన ఉన్నత సంస్కృతి శివాజీ మహారాజ్ దని, ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. అపారమైన యుద్ధ నైపుణ్యంతో శత్రువులను గడగడలాడించిన ఆయన వ్యూహాలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని గెరిల్లా యుద్ధతంత్రాన్ని ఎన్నో దేశాలు ఆదర్శం తీసుకున్నాయని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా పాలన సాగించిన శివాజీ మహారాజ్ ఆశయాల సాధనకు తాము కూడా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా బీజేపీ నేతలు అందె బాబయ్య, శ్రీవర్ధన్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, చైర్మన్, వైస్ చైర్మన్ తదితరులు ఛత్రపతి శివాజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంగం అధ్యక్షులు బీ. నర్సింగ్, ఉపాధ్యక్షులు కె. నవీన్, ప్రధాన కార్యదర్శి బి.శివ, డైరక్టర్ ప్రసాద్, ప్రకాష్, మాజీ అధ్యక్షులు బాలాజీ, బి.శంకర్, సంఘం యువకులు, పెద్దలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ప్రెస్ వెంకటేష్ పై మాజీ కౌన్సిలర్ దాడి

**బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ పై పోలీసులకు ఫిర్యాదు**

**మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ ప్రవర్తనపై విచారణ జరపాలి**

**బార్ లో అనేకమంది పై విచ్చలవిడిగా దాడులు చేశారని విమర్శలు**

**మన దునియా,షాద్ నగర్: ఫిబ్రవరి 19**




షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్ స్థానిక కాంగ్రెస్ నాయకుడు ప్రెస్ వెంకటేష్ పై విరుచుకుపడ్డాడు. ఓ బార్ లో జరిగిన ఈ దాడి సంఘటనను బాధితుడు ప్రెస్ వెంకటేష్ 100 డయల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ప్రెస్ వెంకటేష్ కథనం ప్రకారం.. గురువారం సాయంత్రం మహారాజా ధాబాలో స్థానిక మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ తనపై దాడికి తెగబడ్డట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. తను కొట్టిన దెబ్బల వల్ల వారం రోజుల వరకు శారీరకంగా తనకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని వెంకటేష్ తెలిపారు. అకారణంగా రాజకీయ వైరుధ్యాల వల్ల తనపై దాడి చేశాడని ఆరోపించారు. గతంలో మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ అనేక మందిపై ఇదే బార్ లో దాడి చేశాడని దానికి సంబంధించిన వీడియోలు ఇతర ఫిర్యాదు పత్రాలను మీడియాకు విడుదల చేశారు..

# ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి పంటలను సందర్శించిన కలెక్టర్

**కలెక్టర్ కు స్వాగతం పలికిన మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి**

**ఆర్గానిక్ వ్యవసాయ ఉత్పత్తులు పెరగాలి ఎమ్మెల్యే పాయం**

**ఆదర్శ రైతు దంపతులను సన్మానించిన కలెక్టర్**

**ఆర్గానిక్ పంటలు అద్భుతం ఏడిప తాతారావు**

**మన దునియా బూర్గంపాడు,లక్ష్మీపురం:ఫిబ్రవరి 19**

బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామ ఆదర్శ రైతు యారం లక్ష్మిరెడ్డి, మేడిపల్లిఉదయ్, పోతిరెడ్డి వెంకట్రాంరెడ్డి పంటలను గురువారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ జితేస్ వి పటేల్ సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరిక మేరకు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాజీ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో ఆర్గానిక్ మిర్చిని మంగళవారం నాడు కలెక్టర్ కు అందజేయగా అట్టి మిర్చి నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేయుటకు నేడు శ్రీకారం చుట్టారు. ఆర్గానిక్ పంటల సాగు పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా విస్తరించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పలు సందర్భాల్లో రైతులతో ముచ్చటించినట్టు పోతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్గానిక్ వినియోగం వల్ల ఆరోగ్యంతో కూడిన

ఆదాయం లభిస్తుందని అన్నారు.





మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఫిబ్రవరి । శుక్రవారం । 20 । 2026



# పెంజర్లలో దారుణం..!





**గ్రామ పంచాయతీ 10 % భూమి అమ్మకానికి..**

**పాలకుల ఫిర్యాదుతో వెలుగు చూసిన అక్రమాలు**

**"సిల్వర్ ఫ్రైడ్" వెంచర్ లో రూ.1 కోటి విలువైన భూమికి ఎసరు**

**అక్రమాలు చేసే వారిపై చర్యలు తీసుకోవాలనీ పెంచల గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి డిమాండ్**

**కదలిన గ్రామపంచాయతీ పాలకవర్గం**

**రిజిస్ట్రేషన్ ఆపాలి అంటూ తహసిల్దార్ కు ఫిర్యాదు**

**లేఅవుట్ మ్యాప్ ఏమార్చి రిజిస్ట్రేషన్ కు సిద్ధం**

**మన దునియా,పెంజర్ల:ఫిబ్రవరి 19**

ఎన్నో ఏళ్ల క్రితం వెంచర్ చేసి అందులో 10% గ్రామపంచాయతీ స్థలాన్ని ప్రభుత్వానికి కేటాయించగా, సదరు విలువైన భూమిపై కొందరు అక్రమార్కులు కన్ను వేశారు. సందిట్లో సడే మీయగా వెంచర్ ప్లాన్ మార్చి ప్లాటుగా చూపించి దాదాపు 10 గుంటల పైచిలుకు భూమిని ప్లాట్లు చేసి అమ్మేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ అక్రమాన్ని గమనించిన కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ ఉపసర్పంచ్ మామిడి శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పెద్ద ఎత్తున మండల తహసిల్దార్ రవీందర్ రెడ్డికి గురువారం ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని తప్పుదారి పట్టించి అమ్ముకోవాలని చూస్తున్నారని దీనికి రిజిస్ట్రేషన్ కూడా సిద్ధమైందన్న సమాచారం తమ వద్ద పక్కాగా ఉండడంతో దీనిని అడ్డుకోవాలని గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు గ్రామ సభ్యులు ఫిర్యాదు చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గం రంగంలోకి దిగడంతో సెక్రటరీ గౌస్ సదరు వెంచర్ భూమిలో ప్లాటుగా మార్చిన వైనంపై పరిశీలించి పాలకవర్గం ఒత్తిడితో అక్కడ ప్రత్యేక సూచిక బోర్డును గ్రామపంచాయతీ స్థలంగా పాతించారు.

**ఇది చాలా దారుణం..**

సుమారు 12 గంటల గ్రామపంచాయతీ 10% స్థలం దాని విలువ కోటి రూపాయల పై మాట అని కొందరు ఇందులో కుట్ర చేసి సదరు భూమిని ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసే విక్రయించేందుకు ఓ మాఫియా ప్రయత్నిస్తుందని గ్రామ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి మీడియాకు ఫిర్యాదు చేశారు. తనతో పాటు గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మామిడి భారతమ్మ, కాటం రమాదేవి, డి మహబూబ్ జి, కే వసంత చారి, రామునంట్ల రాములు, షేక్ హార్బల్, మంద మాధవి, ఏ మాధవి, శారద, గ్రామ కార్యదర్శి గౌస్, గ్రామ పెద్దలు మంద శీను, కావలి శేఖర్, వన్ని జంగయ్య, షమియోద్దీన్ తదితరులు కలిసి తహసిల్దార్ రవీందర్ రెడ్డి కి లికిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి తెలిపారు.

**లేఔట్ ప్లాన్ చేంజ్..**

సిల్వర్ ఫ్రైడ్ వెంచర్ లో పాత గ్రామపంచాయతీ రికార్డు ప్రకారం ఉన్న 10% భూమికి సంబంధించిన లేఔట్ పాత ప్లాన్ లో గ్రామపంచాయతీ స్థలంగా చూపించారని ఆ తర్వాత సృష్టించిన మరో లేఔట్ కాపీలో కొత్తగా ప్లాట్లను చూపించి వాటిని విక్రయించేందుకు ల్యాండ్ మాఫియా స్కెచ్ వేసినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే పక్క సమాచారాన్ని సేకరించిన గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ శాంతన్ రెడ్డి ఆధ్వర్యంలో పదిమంది వార్డు సభ్యులు మెజార్టీ పాలకవర్గం ఇప్పుడు ఫిర్యాదుకు సిద్ధమైంది. సంబంధిత స్థలంలో సూచిక బోర్డులు పాతించారు. దీనిపై మరింత పక్క సమాచారంతో ఎవరు చేశారు? ఎందుకు చేశారు? త్వరలోనే మీ ముందుకు..

# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్ఆర్‌సీ ఉక్కుపాదం... రాష్ట్రాలకు ఆదేశాలు

**ఎన్‌హెచ్ఆర్‌సీ పేరుతో పుట్టుకొస్తున్న నకిలీ సంస్థలపై కమిషన్ ఆగ్రహం**

**వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం**

**రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్ఆర్‌సీ**

**ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టి**

**ప్రజల్లో గందరగోళాన్ని నివారించేందుకే ఈ నిర్ణయమని వెల్లడి**




**మన దునియా,న్యూఢిల్లీ:ఫిబ్రవరి 19**

తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్‌సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్ఆర్‌సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్‌సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది. ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్ఆర్‌సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్‌సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# సింహాలు తమ చరిత్రను తాము చెప్పుకోకపోతే,

వేటగాడు చెప్పిన పిట్ట కథలే చరిత్రగా మిగిలిపోతాయి."



పూర్వీకుల చరిత్రను మనం తెలుసుకోకపోతే,

ఆధిపత్య వర్గాలు దానిని వక్రీకరించి,

తమ స్వార్థ రాజకీయాలకు ఆయుధంగా మార్చుకుంటాయి.

ఛత్రపతి శివాజీ మహారాజ్ చరిత్ర కూడా

అదే వక్రీకరణల బారిన పడుతోంది.

వారసత్వ సింహాసనం కాదు ఆయనది

స్వయంకృషితో నిర్మించిన మహా రాజ్యం.

ప్రజలు రాజ్యాన్ని తమదిగా భావించేలా చేసిన నాయకత్వం.

సమానత్వం, న్యాయం, స్వాభిమానం

ఆయన పాలనకు పునాది గా ఉండేవి.

రైతుల గౌరవం కోసం పోరాడిన ధీరుడు.

మహిళల భద్రతకు కట్టుబడిన పరిపాలకుడు.

శక్తివంతమైన సైన్యం, నావికదళం నిర్మించిన వ్యూహకర్త.

పరిపాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టిన దూరదర్శి.

ఆయన "ప్రజల మనిషి"గా ప్రజల మనసులో స్థానం సంపాదించారు.

శివాజీ మహారాజ్ మానవుడు మాత్రమే, దేవుడి అవతారం కాదు.గొప్ప హిందూ రాజు.

ఆయన చాలా గొప్పవాడు వివేకవంతుడు, దూరదర్శి, ధైర్యవంతుడు,

న్యాయవాది, యోధుడు, గొప్ప నాయకుడు.

ఆయన జీవితం, దేశంలో మార్పు తీసుకురావడానికి,

ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశాడు.

"భావాలు లేకుండా మార్పు సాధ్యంకాదు.

ఆలోచనలేకుండా మార్పు సాధ్యంకాదు."

శివాజీ చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా,

రైతులు, మహిళలు, యువత మరింత స్ఫూర్తి పొందగలుగుతారు.

ఈ చరిత్ర వారందరికీ ప్రేరణ కలిగించాలి.

"శివాజీ మాదిరిగా నడుచుకో.

రైతుల్ని పీడించకు, అత్యాచారాలు చేసే వారికి కొమ్ముకాయకు.

నీ మతాన్ని అనుసరించు, కాని పరమతాన్ని ద్వేషించకు."

ఆయన జీవితం ఒక పాఠం

శివాజీ చూపిన మార్గం స్పష్టంగా ఉంది

ధైర్యంగా జీవించు.

నీతిగా నిలుచో.

ప్రజల సంక్షేమం కోసం పోరాడు.

ఈ రోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి%

# మీకు దండంరా నాయనా..?

**కష్టపడి పనిచేశా.. ప్రజలను మెప్పించా**

**నాకు ఎవరి సహకారం అందలేదు..**

**కనీసం స్థానిక బీజేపీ నాయకులు కూడా పట్టించుకోలేదు..**

**కమలానికి అంటుకున్న గులాబీ చిచ్చు**

**మన దునియా,పాలమూరు: ఫిబ్రవరి 19**



మీకు దండంరా నాయనా.. మీ పంచాయతీ ఏమిటో మీరు చూసుకోండి.. వార్డులో కష్టపడి పనిచేశా.. నన్ను నా వాగ్దానాలను నా నడవడికను వార్డు ప్రజలు మెచ్చారు అందుకే అత్యద్భుతంగా ఓట్లు వేశారు. జస్ట్ మిస్.. 40 ఓట్ల పైచిలుకు తేడాతోనే ఓడిపోయాము. నా సొంత కష్టార్జితం అంతేతప్ప నాకు సహకరించింది ఎవరూ లేరని కేవలం వార్డు ప్రజలు ఓటర్లు సహకరించారని చివరకు నా బిజెపి పార్టీ నాయకులు కూడా చేతులెత్తేశారు. ప్రచారంలో నన్ను ప్రోత్సహించలేదు అంటూ 24 వ వార్డు బిజెపి మహిళా అభ్యర్థిని కొండోజు వకుళా దేవి కుమారుడు పట్టణ బిజెపి యువ నాయకుడు వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 24 వ వార్డులో అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం ఎంతో బాధ కలిగించినప్పటికీ రాజకీయాల్లో దిగ్గజమైన మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం సతీమణి మాజీ సర్పంచ్, కౌన్సిలర్ విశాలా విశ్వంపై ఓడినా కూడా తనకు పట్టణంలో ఎంతో గొప్ప పేరు వచ్చిందని వంశీకృష్ణ తెలిపారు. వారు పోటీలో గెలవచ్చు కానీ నేను ప్రజల హృదయాలను మాత్రం పూర్తిగా గెలిచాను అని ఎందరో పార్టీలకు అతీతంగా తనను మెచ్చుకున్నారని ఒక కమిట్మెంట్ తో పనిచేశానని ఇలాంటి పరిస్థితుల్లో తనకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరెవరో ఆర్థిక సహకారం అందించారన్న ప్రచారం మాధ్యమాల్లో జరుగుతుండడం తనకు చాలా బాధ కలిగించిందని పేర్కొన్నారు. తన కష్టార్జితంతో ప్రతి ఓటును బిజెపికి కూడగట్టానని మమ్మల్ని ఏ నాయకుడు ఆదుకోలేదని కనీసం ప్రచారంలో సూచన సలహాలు కూడా చేయలేదని పార్టీ ఇంచార్జ్ అందే బాబయ్య మొదలు, శ్రీ వర్ధన్ రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు కూడా సహకరించలేదని వంశీకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. తను ఓడినా గొప్ప గౌరవంగా భావిస్తున్నానని స్వల్ప మెజార్టీతో దిగ్గజాలపై ఓడిపోవడం వల్ల పట్టణంలో తనకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయని గుర్తు చేశారు. అనవసరమైన అభాండాలు తమ పోటీపై వేయకూడదు అని సోషల్ మీడియాలో ఆయా పార్టీ పార్టీల కార్యకర్తలకు అప్పీలు చేశారు..

మన దునియా
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number
TELTEL/2023/85680

# టీఎస్ టి డబ్ల్యూ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ.



**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 19**

ములుగు జిల్లా మంగపేట మండలంలో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం 2026 క్యాలెండర్ ను ఏ హెచ్ ఎస్ బ్రాహ్మణపల్లి పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తూనే గిరిజన విద్యార్థినీ విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి, వికాసానికి కృషి చేస్తుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దెల అంజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వాసం సారంగపాణి, మండల అధ్యక్షులు కొమరం మాధవరావు, వార్డెన్ కొమరం నరసయ్య, ఉపాధ్యాయులు మడి మల్లయ్య, చింత సమ్మయ్య, కొమరం అశోక్, వీరన్న, హరిలాల్, రామ్ కుమార్, బండ్ల.రాంబాబు,చేల. శాంతకుమారి ,బంగారి.విజయ, కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వైష్ణవి స్కూల్లో విద్యార్థులు చత్రపతి శివాజీ జయంతి ఘనంగా జరుపుకున్నారు




**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 19**

ములుగు జిల్లా మంగపేట మండలంలో శ్రీ వైష్ణవి స్కూల్ లో విద్యార్థులు ఛత్రపతి శివాజీ జయంతి ఘనంగా జరుపుకున్నారు స్కూల్ ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులకు ఛత్రపతి శివాజీ గురించి వివరించి చెప్పారు ఛత్రపతి శివాజీ ఖ్యాతి పొందిన శివాజీ రాజే బోంస్లే పిబ్రవరి 10,1627-ఏప్రిల్ 3,1680 పశ్చిమ భారతదేశన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించాడు రాయగడ్ రాయగడ్ లో చత్రపతి శివాజీ తండ్రి అయిన షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా ఉంటూ మొగల్ రాజులను వ్యతిరేకిస్తూ యుద్ధాల్లో పాల్గొనేవాడు నిజం సాహిల పైన షాజహాన్ దండయాత్ర చేసినప్పుడు షాహాజీ సైనికులకు బలోపేతం చేయడంలో కీలకపాత్ర వహించాడు తన ఆదేశాలను దిక్కరించినందుకు లఖుజీ జాదవ్ రావు అనే మరాఠా యోధుణ్ణి నిజాంషాహీ ప్రభువు హత్య చేయించాడు 17 ఏళ్ల వయసులో శివాజీ మొట్టమొదటి యుద్ధం చేసి బీజాపూర్ సామ్రాజ్యానికి చెందిన దోర్నాకోట ను సొంతం చేసుకున్నాడు మరో మూడేళ్లలో కొండన,రాజుఘడ్ కోటలను సొంతం చేసుకుని పూనే ప్రాంతాన్ని అంతా తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు శివాజీ తన కోటలను సొంతం చేసుకోవడం చూసి ఆదిల్షా మోసపూరితంగా శివాజీ తండ్రి అయిన షాహాజీని బంధీ చేసాడు

# రెవిన్యూ అధికార్లతో చేతులు కలిపి ఇసుక కాంట్రాక్టర్ల దందా

**మంగపేట (మన దునియా న్యూస్) పిబ్రవరి 19**



ములుగు జిల్లా మంగపేట మండలం మల్లూరు గ్రామం లో ఇష్టారాజ్యాంగ నడుస్తున్న ఇసుక దందా కాంట్రాక్టర్లతో చేతులు కలిపిన ప్రభుత్వ అధికారులు మల్లూరు గ్రామంలో రాజ కాలనీ వెనుక వాగులో ఇష్టానుసారంగా యదేచ్చగా రెవెన్యూ అధికారులతో కాంట్రాక్టర్ చేతులు కలిపి ఇష్టానుసారంగా ఇసుకను తరలించడం జరుగుతుంది ఎవరు పర్మిషన్ ఇచ్చారు అసలు ఏంటి అని వివరం కోరగా ఇది అంతా రెవెన్యూ అధికారులు ఆర్ ఐ చెప్పారు అది వాళ్లకు సంబంధించింది అని సమాధానం ఇస్తున్నారు దీనినే గ్రామంలో ఉన్నటువంటి గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు గ్రామంలో ఉన్నటువంటి ఇతర ప్రభుత్వ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు దయచేసి

# విద్యుత్ సంస్థలో అవినీతిపై ప్రభుత్వం ఉక్కుపాదం.. 8 మంది ఇంజినీర్ల సస్పెన్షన్..

**మన దునియా హైదరాబాద్,ఫిబ్రవరి 19**

దక్షిణ మండల విద్యుత్ సంస్థలో అవినీతి ఆరోపణలపై తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో మొత్తం 8 మంది ఇంజినీర్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.బివిజిలెన్స్ విచారణలో అవినీతి ఆరోపణలు నిజమని తేలడంతో ఈ చర్యలు తీసుకుంది. ఈ ఘటన విద్యుత్ శాఖలో తీవ్ర చర్చకు దారి తీసింది. ప్రజలకు సేవలందించే కీలక విభాగంలో అవినీతి చోటుచేసుకోవడం ఆందోళనకరంగా మారింది.

**అవినీతిపై ఫిర్యాదులు..**

విద్యుత్ శాఖలో అవినీతి జరుగుతోందన్న ఆరోపణలపై కొంతకాలంగా అనేక ఫిర్యాదులు అందాయి. మొత్తం 150కు పైగా ఫిర్యాదులు అందిన నేపథ్యంలో.. విజిలెన్స్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా అధికారులు పలు ఆధారాలను సేకరించారు. ఫిర్యాదుల్లో పేర్కొన్న అంశాలను పరిశీలించి సంబంధిత ఇంజినీర్ల పాత్రను గుర్తించారు. ఈ విచారణలో అవినీతి జరిగినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి.

**డిజిటల్ మార్గాల్లో లంచాల స్వీకరణ..**

విజిలెన్స్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇంజినీర్లు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ చెల్లింపు మార్గాల ద్వారా లంచాలు తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణంగా నగదు రూపంలో జరిగే లంచాల స్థానంలో డిజిటల్ చెల్లింపులను ఉపయోగించడం గమనార్హం. సేవలు అందించేందుకు, ఫైళ్లను త్వరగా పరిష్కరించేందుకు, కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు 8 మంది అధికారులు లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ చెల్లింపుల ద్వారా జరిగిన లావాదేవీలను అధికారులు సాంకేతికంగా పరిశీలించి ఆధారాలు సేకరించారు. సస్పెండ్ అయిన వారిలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు ,అసిస్టెంట్ ఇంజినీర్లు, సబ్ ఇంజినీర్లు ఉన్నారు. మొత్తం 8 మంది అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. వారిపై మరింత శాఖాపరమైన విచారణ కూడా చేపట్టే అవకాశం ఉంది.

**ప్రభుత్వం కఠిన వైఖరి..**

అవినీతి విషయంలో తెలంగాణ సర్కార్ కఠిన వైఖరి అవలంభిస్తోంది. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ శాఖల్లో అవినీతి సహించమని ప్రభుత్వం స్పష్టం చేసింది. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కేసులో మరికొందరి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని చర్యలు తీసుకునే అవకాశం ఉంది. విద్యుత్ శాఖలో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచాలు డిమాండ్ చేస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. అవినీతి నిర్మూలనకు ప్రజల సహకారం అవసరమని తెలిపారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**ఎస్ఐ రాజ్ కుమార్**


**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:కొత్తగూడ:ఫిబ్రవరి 19**

మహబూబాబాద్ జిల్లా::కొత్తగూడ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ హాస్టల్‌ను స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్ గారు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరగనున్న వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.పరీక్షల సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా, ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలని ఎస్ఐ సూచించారు. సమయాన్ని వృథా చేయకుండా లక్ష్యం వైపు అడుగులు వేయాలని కోరారు.యువత పెడదారి పట్టకుండా చదువుపైనే శ్రద్ధ పెట్టాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, చదువుకోవడానికి అవసరమైన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కరుణాకర్,విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఐ గారు తమ వద్దకు వచ్చి ధైర్యాన్ని



నింపడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
ఫిబ్రవరి । శుక్రవారం । 20 । 2026



# ఏడు పరుగులకే 6 వికెట్లు.. గెలవాల్సిన మ్యాచ్ అప్పగించిన టీమిండియా..

**సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది.**

**ఏడు పరుగులకే 6 వికెట్లు.. గెలవాల్సిన మ్యాచ్ అప్పగించిన టీమిండియా..!**



సొంతగడ్డపై ఆస్ట్రేలియా బోణీ కొట్టింది. పొట్టి సిరీస్ తొలిపోరు కంగుతిన్న ఆతిథ్య జట్టు రెండో మ్యాచ్‌లో భారత్‌కు షాకిచ్చింది. ఓపెనర్లు జార్జియా వోల్(88), బేత్ మూనీ(46)ల విధ్వంసంతో టీమిండియాకు సవాల్ విసిరిన ఆసీస్.. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. హర్మన్‌ప్రీత్ కౌర్(36) పోరాడినా మిగతా బ్యాటర్లు విఫలమవ్వడం విజయావకాశాల్ని దెబ్బతీసింది. అష్లే గార్డ్‌నర్ (3-22) తిప్పేయగా 19 పరుగుల తేడాతో గెలుపొందిన కంగారూ టీమ్.. మూడు టీ20ల సిరీస్‌ను సమం చేసింది.ఆస్ట్రేలియా పర్యటనను విజయంతో ఆరంభించిన భారత జట్టు రెండో మ్యాచ్‌లో తేలిపోయింది. పేసర్లు రేణుకా సింగ్.. క్రాంతి గౌడ్‌లు ఆరంభంలోనే వికెట్ తీయకపోవడంతో ఓపెనర్లు జార్జ్ వోల్(88), బేత్ మూనీ(46)లు చెలరేగిపోయారు. పోటీపోటీగా బౌండరీలతో టీమిండియా బౌలింగ్ దళంపై విరుచుకుపడిన ఇద్దరూ.. తొలి వికెకు సెంచరీ భాగస్వామ్యంతో భారీ స్కోర్‌కు బాటలు వేశారు.ఆసీస్ నిర్దేశించిన 164 పరుగుల ఛేదనలో ఓపెనర్లు స్మృతి మంధాన(31), షఫాలీ వర్మ(29)లు ధనాధన్ ఆడినా.. ఎక్కువ సేపు క్రీజులో నిలువలేదు. ఆసీస్ సారథి మొలినెక్స్ ఓవర్లో షఫాలీ వెనుదిరగగా.. డేంజరస్ మంధానను కిమ్ గార్త్(2-16) పెవిలియన్ పంపింది. జెమీమా రోడ్రిగ్స్(4) ఇలా వచ్చి అలా వెళ్లగా.. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(36), రీచా ఘోష్(19)లు కాసేపు పోరాడారు. కానీ.. హర్మన్‌ప్రీత్‌ను గార్త్ ఔట్ చేయడమే ఆలస్యం భారత జట్టు టకటకా వికెట్లు కోల్పోయింది.

7 పరుగుల వ్యవధిలోనే

హర్మన్‌ప్రీత్ వెనుదిరిగినా.. మన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ, రీచా ఘోష్‌లు ఉన్నారులే గెలుస్తామనిపించింది. కానీ, అనూహ్యంగా హర్మన్ ఔటయ్యేసరికి 124-4తో ఉన్న టీమిండియా.. ఏడు పరుగుల వ్యవధిలోనే ఆరు వికెట్లు కోల్పోయి ఓటమిపాలైంది. గార్డ్‌నర్ 3 వికెట్లతో రాణించగా.. 19 పరుగుల తేడాతో గెలిచిన ఆసీస్ పొట్టి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఫిబ్రవరి 21న అడిలైడ్ ఓవల్‌లో నిర్ణయాత్మక మూడో టీ20 జరుగనుంది.

# ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ డకౌట్లు.. నంబర్ 1 బ్యాటర్ వైఫల్యానికి అంతమెప్పుడు !

టీ20ల్లో నంబర్ 1 బ్యాటర్.. ఇంకేముంది వరల్డ్‌కప్‌లో వీరకొట్టుడుతో వైరలవుతాడు.. భారత జట్టు మూడో కప్పు విజయంలో అభిషేక్ శర్మ ) కీలకమవుతాడని సెలెక్టర్లే కాదు అభిమానులూ అనుకున్నారు. కానీ, సీన్ రివర్సవుతోంది. టీమిండియాకు ప్రధాన బలంగా ఎదిగిన అతడే ఇప్పుడు ప్రధాన బలహీనతగా మారాడు. అవును.. ఏడాది కాలంగా నిలకడగా రాణించిన అభిషేక్ మెగాటోర్నీలో మాత్రం డకౌట్లతో వార్తల్లో నిలుస్తున్నాడు. పవర్ హిట్టర్‌గా జట్టుకు శు భారంభం ఇస్తాడనుకుంటే.. పేలవ షాట్లతో వికెట్ ఇచ్చేసి మిగతా వారిపై ఒత్తిడి పెంచుతున్నాడు. అమెరికాపై తొలి ఓవర్లోనే ఔటైన అభిషేక్.. పాక్‌పై, నెదర్లాండ్స్‌పైనా సున్నా చుట్టేశాడు. లీగ్ దశలో సరే.. కీలకమైన నాకౌట్ దశలో ఈ డేరింగ్ బ్యాటర్ ఇలానే ఆడితే విజయావక స్వదేశంలో పొట్టి ప్రపంచకప్ ఆడుతున్న భారత జట్టు ఓపెనర్ అభిషేక్ శర్మపై కొండంత నమ్మకం పెట్టుకుంది. 200లకు పైగా స్ట్రయిక్ రేటుతో రెచ్చిపోయే ఈ చిచ్చరపిడుగు చెలరేగితే.. ప్రత్యర్థిని సగం దెబ్బతీసేయొచ్చు అని సూర్యకుమార్ సేన భావించింది. ఏమైందో తెలియదు.. మెగాటోర్నీలో మాత్ర మనోడు వరుసగా సున్నాలు చుట్టేస్తున్నాడు. ఒంటిచేత్తో మ్యాచ్ గమనాన్ని మార్చగల ఈ డాషింగ్ బ్యాటర్ తొలి ఓవర్లోనే పెవిలియన్ చేరుతున్నాడు. వరల్డ్ నంబర్ 1 బ్యాటర్‌గా ప్రపంచకప్‌లో ఆడుతున్న అతడు.. మూడు డకౌట్లతో చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఈ ఏడాది ఏకంగా ఐదుసార్లు అతడు ఖాతా తెరవలేదు. ఒక క్యాలండర్ ఇయర్లో అత్యధిక డకౌట్ల(ఆరు పర్యాయాలు)తో పాక్ ఓపెనర్ సయీం ఆయూబ్ ముందున్నాడు. సన్నాహక సిరీస్‌లో న్యూజిలాండ్‌పై సెంచరీతో ఇషాన్ కిషన్(×ంష్ట్రుఅ ఖఱంష్ట్రుఅ).. వరుస అర్ధ శతకాలతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఫామ్ చాటుకున్నారు. అయినా.. అభిషేక్ శర్మపై ఎవరికీ కించిత్ అనుమానం కూడా లేదు. 'మనోడు ఇరగదీస్తాడు.. తొలి ఓవర్ నుంచే ఊచకోతతో ప్రత్యర్థిని ఒత్తిడిలో పడేస్తాడు అనుకున్నారు' అభిమానులు. కానీ.. అంచనా తప్పింది. లీగ్ దశలో మూడు మ్యాచుల్లోనూ అభిషేక్ బ్యాట్ నుంచి ఒక్కటంటే ఒక్క పరుగూ రాలేదు. డేంజరస్ బ్యాటర్ కావడంతో ప్రత్యర్థి బౌలర్లు అతడి వికెట్‌పై గురి పెట్టడం మామూలే. కానీ, అభిషేక్ మాత్రం.. తన స్టయిల్ మార్చుకోవడం లేదు. తొలి బంతికే బౌండరీ బాది బౌలర్‌పై పైచేయి సాధించాలనుకునే తత్వం మంచిదే. కానీ.. వరల్డ్‌కప్‌లో అది బెడిసికొడుతోంది. ఫలితంగా.. నంబర్ 1 టీ20 బ్యాటర్ వరుసగా మూడు మ్యాచుల్లో డకౌటయ్యాడు.

పవర్ ప్లేలోనే 4 వికెట్లు

యూఎస్ఏతో మ్యాచ్‌లో వసీం ఖాన్ పక్కా ప్లాన్‌తో అభిషేక్‌ను ఔట్ చేయగా.. పవర్ ప్లేలోనే 4 వికెట్లు కోల్పోయింది భారత్. పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా సైతం అభిషేక్‌ను ఊరించి బోల్తా కొట్టించాడు. అతడు ఔటైనా.. ఇషాన్ విధ్వంసక ఆటతో పాక్ బౌలర్లను వణికించాడు. ఒకవేళ ఇషాన్ అర్ధశతకం బాదకుంటే టీమిండియా కష్టాల్లో పడేది. చివరి లీగ్ మ్యాచ్‌తోనైనా ఫామ్‌లోకి వస్తాడనుకుంటే.. డచ్ జట్టుపై బౌల్డయ్యాడు అభిషేక్. నెదర్లాండ్స్ పేసర్ ఆర్యన్ దత్ ఏకంగా బౌల్డ్ చేసి తొలి ఓవర్లోనే వికెట్ సాధించాడు. దూకుడే మంత్రగా ఆడే ఈ లెఫ్ట్ హ్యాండర్.. ఇషాన్ కిషన్‌లా బంతిని అంచనా వేసి ఆడితే మంచిదని మాజీలు సూచిస్తున్నారు. పాక్‌పై ఇషాన్ ఆడిన ఇన్నింగ్స్ మ్యాచ్ ఫలితాన్ని శాసించింది. అలానే.. అభిషేక్ కూడా ఆడితే నాకౌట్‌లో భారత్‌కు ఎదురుండదు. కానీ.. వరుస వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకుంటే మంచిది. లేదంటే.. ఉప్పెనలా దూసుకొచ్చిన అతడు.. అంతే వేగంగా జట్టుకు దూరమయ్యే అవకాశాల్ని కొట్టిపారేయలేం.



# వరల్డ్‌కప్‌లో డేంజర్‌బెల్స్.. శ్రీలంకను చిత్తుగా ఓడించిన జింబాబ్వే..!



ప్రపంచకప్‌లో జింబాబ్వే డేంజర్ బెల్స్ మోగిస్తోంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాను ఓడించి ఇంటికి పంపిన ఆఫ్రికా జట్టు మరో సంచలనం ఈసారి శ్రీలంకను చిత్తు చేసింది. నాకౌట్‌కు అజేయంగా దూసుకెళ్లాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. బౌలర్ల కృషిని నిలబెడుతూ.. ఓపెనర్ బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), కెప్టెన్ సికిందర్ రజా(45)లు చెలరేగిపోగా.., పొట్టి క్రికెట్ చరిత్రలో రెండో అత్యధిక ఛేదనతో రికార్డు నెలకొల్పింది. తద్వారా ఆసీస్‌పై విజయం గాలివాటం కాదని.. తమలో విజయకాంక్ష రగులుతూనే ఉందని పెద్ద జట్లకు హెచ్చరికలు పంపింది సికిందర్ రజా బృందం.ప్రపంచకప్‌లో ఆడడమే కాదు అద్భుత విజయాలతో వార్తల్లో నిలుస్తోంది జింబాబ్వే. రెండో లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 23 పరుగుల విజయంతో అందర్నీ ఆశ్చర్యపరిచిన ఆఫ్రికా జట్టు.. చివరి లీగ్ మ్యాచ్‌లో శ్రీలంకపై పంచ్ విసిరింది. ఆల్‌రౌండ్ షోతో ఆతిథ్య జట్టును కట్టడి చేసిన జింబాబ్వే.. ఛేదనలోనూ దుమ్మురేపింది.ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్(63 నాటౌట్), మరుమణి(34)లు లంక బౌలర్లను ధీటుగా ఎదుర్కొని.. శుభారంభమిచ్చారు. దూకుడే మంత్రగా చెలరేగిన ఈ జోడీ పవర్ ప్లేలోనే 54 రన్స్ పిండుకుంది. ఎట్టకేలకు ఈ ద్వయాన్ని వెల్లలాగే విడదీసినా.. సికిందర్ రజా(45) వస్తూనే తుఫాన్‌లా ముంచెత్తాడు. ఎదుర్కొన్నది 26 బంతులో అయినా.. ఎడాపెడా బౌండరీలు బాదిన రజా.. లంక నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు.

# మహిళా క్రికెట్‌లో మహారాణి.. దిగ్గజాలను దాటేసిన హర్మన్‌ప్రీత్..!



ఝతీఝఅజూతీవవ్ ఖఝబతీ : వన్డే వరల్డ్‌కప్ విజయంతో భారత మహిళా క్రికెట్ సుదీర్ఘ కలను సాకారం చేసిన హర్మన్‌ప్రీత్ కౌర్ (ఝతీఝఅజూతీవవ్ ఖఝబతీ) కొత్త ఏడాదిలో చరిత్ర సృష్టించింది. టీమిండియాకు తొలి ఐసీసీ ట్రోఫీ అందించిన సారథిగా అప్పుడు రికార్డు నెలకొల్పిన తను.. ఈసారి దిగ్గజాలకు సాధ్యమవ్వని ఘనత సొంతం చేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన మహిళగా హర్మన్‌ప్రీత్ అవతరించింది. ఆస్ట్రేలియా గడ్డపై గురువారం రెండో టీ20లో ఆడడం ద్వారా హర్మన్‌ప్రీత్ ఈ ఫీట్ సాధించింది. దూకుడైన ఆటతో భారత జట్టులో కీలక బ్యాటర్‌గా ఎదిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ తనపేరిట పలు రికార్డులు రాసుకుంటోంది. సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. టీమిండియాను విశ్వవిజేతగా నిలిపిన హర్మన్‌ప్రీత్.. అత్యధిక మ్యాచ్‌లు ఆడేసింది. అంతర్జాతీయ క్రికెట్‌లో న్యూజిలాండ్ సీనియర్ బ్యాటర్ సుజీ బేట్స్ రికార్డును బ్రేక్ చేస్తూడ 356వ మ్యాచ్‌లో ఆడింది భారత కెప్టెన్.

# హైదరాబాద్ గోల్ఫ్ ఓపెన్ షురూ




హైదరాబాద్, ఆట ప్రతినిధి: టీ గోల్ఫ్ ఫౌండేషన్, బౌల్డర్‌హిల్స్ గోల్ఫ్ క్లబ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ గోల్ఫ్ ఓపెన్ బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 300 మందికి పైగా గోల్ఫర్లు ఈ టోర్నీలో పోటీపడుతున్నారు. ఇందుకు సంబంధించిన ట్రోఫీని టీ గోల్ఫ్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎన్ఆర్ఎన్ రెడ్డి, మధుసూదన్‌రావు, పాపిరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పేలా చార్మినార్, బుద్ధ విగ్రహం చిత్రాలను ట్రోఫీపై డిజైన్ చేశారు. గురువారం, శుక్రవారం క్వాలిఫయింగ్ రౌండ్లు, శనివారం ఫైనల్ నిర్వహిస్తామని ఎన్ఆర్ఎన్ రెడ్డి పేర్కొన్నారు.

మన దునియా

Our News Our World

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



# అండర్ 18... ఐశ్వర్య రాజేశ్ కొత్త సినిమా

ప్రముఖ నటి ఐశ్వర్య రాజేశ్, నటుడు విక్రాంత్ ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి 'అండర్ 18' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించడం విశేషం. ఈ చిత్ర దర్శకుడు కార్తీక్ పెరుమాల్‌సామి గతంలో వెట్రిమారన్ దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు.ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి. జగదీశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మద్రాస్‌కారన్' విజయం తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రమిది. 'అండర్ 18' సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఒక ఎమోషనల్ క్రైమ్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. నేరం కారణంగా ప్రభావితమైన ఒక కుటుంబం యొక్క భావోద్వేగాలను, క్రైమ్ ప్రపంచంలోని క్రూరమైన కోణాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులోని అంతగా వెలుగులోకి రాని కొన్ని నేరాల నేపథ్యాన్ని దర్శకుడు ఈ కథ కోసం ఎంచుకున్నారని సమాచారం.సామాజిక వాస్తవికత, కుటుంబ భావోద్వేగాల కలబోతగా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో కిశోర్‌తో పాటు పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. హోసూర్, చెంగల్పట్టు, చెన్నైలోని వాస్తవ లొకేషన్లలో చిత్రీకరణ జరపనున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు వేల్‌రాజ్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సామ్ సి.ఎస్. సంగీతం అందిస్తున్నారు. ఇళంగో కృష్ణన్, కార్తీక్ నేతా పాటలకు సాహిత్యం అందిస్తున్నారు.

# 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి సెకండ్ సింగిల్ ప్రోమో రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర బృందం నుంచి మరో అప్ డేట్ వచ్చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని రెండో పాట ప్రోమోను మేకర్స్ నేడు విడుదల చేశారు.'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో వస్తున్న ఈ రెండో పాట ప్రోమోను గురువారం విడుదల చేశారు. ఈ పూర్తి లిరికల్ వీడియోను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సాహిత్యం అందించగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఇక, ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్. పార్తిబన్, అశుతోష్ రాణా, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవి సీజన్‌లో రాబోతున్న తొలి పెద్ద సినిమా ఇదే కావడంతో బాక్సాఫీస్ వద్ద సందడి ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.





# యువతకు మృణాల్ ఠాకూర్ లవ్ సలహా

'సీతారామం', 'హాయ్ నాన్న' చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు ఎంతగానో దగ్గరైన నటి మృణాల్ ఠాకూర్, ప్రేమ విషయంలో నేటి యువతకు ఓ ముఖ్యమైన సందేశం ఇచ్చారు. ప్రేమను కాపాడుకోవాలంటే ఓపిక చాలా అవసరమని, దానిపై సులభంగా నమ్మకం కోల్పోవద్దని ఆమె సూచించారు. ప్రస్తుతం తన కొత్త చిత్రం 'దో దీవానే షెహర్ మే' ప్రమోషన్లలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఓ ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ.. "ప్రస్తుత డిజిటల్ ప్రపంచంలో ప్రేమలో ఓపిక తగ్గిపోతోంది. అందుకే చాలామంది ఒకరినొకరు తేలిగ్గా వదులుకుంటున్నారు. మా సినిమాలో పాత్రల మాదిరిగా పాతకాలపు మనస్తత్వం ఉంటే బాగుంటుంది. చిన్న గొడవ వస్తే చాలు, వెంటనే ఒకరినొకరు బ్లాక్ చేసేస్తున్నారు. మా దారులు వేరు, మేం ఒకరికొకరం సెట్ కాము అని తేలిగ్గా చెప్పేసి సంబంధాలను వదులుకుంటున్నారు" అని అన్నారు."ప్రతి యువతీ యువకుడు ప్రేమను నమ్మాలని కోరుకుంటున్నాను. దయచేసి ప్రేమపై నమ్మకం వదులుకోవద్దు. అది చాలా అందమైన, అద్భుతమైన అనుభూతి. సరైన వ్యక్తి మీ జీవితంలోకి వస్తే, జీవితం సులభంగా మారుతుంది. అందుకే సరైన వ్యక్తి కోసం ఓపికగా ఎదురుచూడండి. అంతేకానీ తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దు" అని యువతకు ఆమె సలహా ఇచ్చారు.ఇక 'దో దీవానే షెహర్ మే' చిత్రంలో మృణాల్‌తో పాటు సిద్ధాంత్ చతుర్వేది, సందీపా ధర్, ఆయేషా రజా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంజయ్ లీలా భన్సాలీ, జీ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫిబ్రవరి 20న విడుదల కానుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com